
# జీవిత సంగీత

రామలక్ష్మి



(గత సంచిక తరువాయి)

రామకృష్ణ కలకత్తాలో ప్రోగ్రామ్ ఇవ్వవలసిన రోజు వచ్చింది. అక్కడ జరుగుతున్న ఉత్సవాల్లో సంగీత సభలు కూడా ఏర్పాటుచేశారు. ప్లైన్ కాగానే రామకృష్ణ హడావుడిగా ప్రయాణ సన్నాహంలో అర్ధరాత్రి లేచి బయలుదేరాడు. మీనాక్షి జాగ్రత్తగా ఆరోగ్యం చూచుకోమంటూ పది సార్లు చెప్పింది. రామకృష్ణకి మీనాక్షి హెచ్చరింపులు అలవాటే. అతను వెళ్తుంటే, అలా చూస్తూ విగ్రహ సదృశంగా చాలాసేపు నిలబడిపోయింది ఆమె. ఏమిటో తెలియని దిగులు హృదయాన్ని పిండి, ముక్కలు చేస్తున్నది. ఇటువంటి బాధ వేదన మీనాక్షికి చిరపరిచితమే. అయినా, ఎందుకో కొంత ఆ రోజు కొత్తదనమేదో తోచింది. ఆనాటి రాత్రి ఏదో విధంగా రాత్రిళ్ళను ఒంటరిగా నిద్రపోయింది. ఆ కలత—నిద్రలో కూడా ఆమెకి సుఖం లేకపోయింది.

తూర్పుదిక్కున వెలుగు—రేఖలు కనిపిస్తుండగా మీనాక్షి సగం—నిద్రనుండి లేచింది. కొద్దిగా తేలిక—మబ్బులు తారాడుతున్నాయి. ... పనుల్లో నిమగ్నమైపోయింది ఆమె. ఊపిరాడనట్టుగా తిరుగుతూ, అవ్యక్తంగా, యాంత్రికంగా, పని చేస్తున్నది. రాత్రినుండి కాళ్ళు చేతులు నొప్పులుగా ఉన్నాయి. ఉన్నట్టుండి గుండెల్లోకి ఎవరో పెద్ద రాయి ఎత్తుతున్నట్లవుతున్నది. పైగా, ఉపవాసం; శ్రీరామనవమి; ఆరాధన జరుగుతుంది ఆ రోజు. స్వస్థతగా లేనప్పుడు ఉపవాసం చేసి ఆరోగ్యం ఎందుకు పాడుచేసుకోవటం అని కొప్పడ్డది సరస్వతి. అయినా, మీనాక్షి మొండిపట్టు వదలలేదు. మరొక సమయంలోనైతే, ... నేది. కాని ఇప్పుడు ఏదేదో దోషం ఉంటే ... తను భగవంతుడు ... చేస్తే ఆ పొరపాటుకి రామకృష్ణ శిక్ష అనుభవిస్తాడేనని భయం—మనసుకి దౌర్బల్యం. ఉపవాసం వెయ్యటం మానుకోలేదు.

అస్వస్థ చిత్తంతోనే పనులన్నీ చేయసాగించింది. తలనిండా స్నానం చేసింది. నుదుట నిండుగా బొట్టుపెట్టుకున్నది. సరస్వతి సహాయంతో సీతారామ విగ్రహాలను అలంకరించింది. రామచంద్రుడి మెడలో పువ్వుల హారము, సీతా కంఠంలో ముత్యాల సరమూ అమర్చింది. శ్రీరాము చిరునవ్వు నవ్వాడు. సీతాదేవి పెదవులు మరికొంచెం ఎరుపెక్కినయ్— కాదు; అలా కనిపించింది మీనాక్షికి. 'సదేదే ఇలా నవ్వుకయ్యా రామచంద్ర మా సీతకు కోపంవస్తుంది' అన్నది నవ్వుకుంటు.

భర్తతో కలిసి కూర్చుని పూజలు చేసిం ... పూర్తిచేసుకుని భర్తకు భోజనం పెట్టి, తను ప్రసాదం తీసుకుందామని ...

28 వ పేజీ చూడండి

# దేశ రక్షణ నిధికై ఉదారంగా విరాళాలు యివ్వండి

మనోహరమైన మధురసువాసనలు వెదజల్లు

**బైకోప్రాడక్ట్సు వారి సెంట్లు**



ఆనందమును, ఉత్సాహమును కలిగించును.


- మనోరంజితం.
- గంధరాజ్, జాస్మిను.
- ఫాన్సీబకెట్.
- రోజ్, లెవెండరు.

మట్టుపల్లి గోపాలకృష్ణమూర్తి, బి.కాం.,
మాన్యుఫాక్చరర్సు, రిప్రజెంటేటివ్సు, గుంటూరు-2.

ప్రతి ఒక్క బాటిలుకు 63 సం॥ క్యాలండరు ఉచితం



# నాణ్యత మరియు పొదుపు కుటుంబం అంతటికి




CAP-C-2 TEL.

## కాల్గేట్

*బహుళ వినియోగ టాల్క్*

అపురూపమైన పువ్వుల శాశ్వత సువాసనగలది!


# జీవిత సంగీత

19 వ పేజీ తరువాయి

…గ్గరకు వెళ్ళింది మీనాక్షి. అనుకోకుండ కాళ్ళు తడబడినాయి. అంతవరకు ఒక మాదిరిగా ఉన్న శరీరానికి ఒక్కసారిగా నీరసం క్రమ్ముకొచ్చినట్టయింది. అక్కడున్న గోడలు, కిటికీలు, పటాలు, విగ్రహాలు ఒక్కమారుగా గిరగిర తిరిగిపోయాయి కళ్ళముందే. అలా అవుతూ దేమోనని లీలగా భావిస్తూనే ఉంది మీనాక్షి. ఆ పరిస్థితిలో ఆ కాళ్ళల్లో బలాన్ని కూడదీసుకోలేకపోయింది. "సరస్వతీ! కళ్ళు తిరుగుతున్నాయి" అంటూనే నేలమీద పడిపోయింది. కొన్ని నిమిషాల్లో జరిగిపోయిన ఆ సంఘటనను ఎవరూ ఊహించలేదు. ముందు గదిలో పేపరు చూస్తున్న భర్త, అవతలిగదిలో ఉన్న సరస్వతి పరుగెత్తుకు వచ్చారు. పడి ఉన్న మీనాక్షిని చూడగానే, ఇద్దరి గుండెలూ దడదడ కొట్టుకున్నాయి. మీనాక్షికి వంటిమీద తెలివిలేదు. మావగారు కోడలు కలిసి ఆమెను తెలివిలేని సమయంలోనే మంచంమీదకు చేర్చారు.

కొన్ని క్షణాలు గడిచాయి. మీనాక్షి మొహంమీద నీళ్ళు చిలకరించగానే, ఆమె కళ్ళు మెల్లిగా విడివడ్డాయి. ఆ కళ్ళల్లో విపరీతమైన అలసట, మరి కొంత కన్నీరు కూడా దాగి అస్పష్టంగా కనిపిస్తున్నాయి. కష్టంగా పెదవుల కదుపుతూ 'రామకృష్ణా!' అంది మీనాక్షి నీరసంగా; అంటూ ఉండగానే, కనుకొనల్లో కన్నీరు పెల్లుబికింది. అకస్మాత్తుగా వెక్కటం ప్రారంభించింది మీనాక్షి. సరస్వతి హృదయాన్ని స్థిమితపర్చుకుంటూ ఉపచారాలు చేస్తున్నది. లోలోపల సరస్వతికీ, మీనాక్షి భర్తకూ కంగారు అంతా ఇంతా లేదు. మీనాక్షి ఎప్పుడూ అటువంటి ఉద్వేగకరమైన స్థితిలో లేదు. పైగా క్షణాలు గడుస్తున్నకొద్దీ ఆవిడ పరిస్థితి అధ్వాన్నమవుతున్నది. వళ్ళంతా చెమటలు క్రమ్ముతున్నాయి. మాట చెప్పలేనంత గోడుగా వస్తూ ఉంది.

మీనాక్షి భర్త తొందరగా డాక్టరుకు ఫోను చేశాడు. కాని, ఇంట్లో అతను లేడు. హాస్పటల్లో కూడా అటువంటి వేళ ఉండరు డాక్టర్లు. ఎలా? డాక్టరు నెవర్నయినా తీసుకువద్దామంటే ఈవిధంగా ఉంది భార్య. ఆవిడని వదలి వెళ్ళాలో ఏమో తెలియలేదతనికి. దగ్గర కూర్చొని తల నిమురుతూ, తగ్గిపోతుందని ధైర్యం చెప్పసాగాడు. అయినప్పటికీ మీనాక్షి వదనంలో అపనమ్మకం ప్రస్ఫుటమయింది. గద్గదికంగా, దైన్యంగా "నేను మరి బ్రతకనండీ! .... బ్రతకను.... బ్రతకాలని లేదు కూడా .... ఎంతో వేగంగా వెళ్ళిపోవాలనుంది —కాని .... కాని .... సరస్వతి! ...." నేత్రాంచలాల్లో నిలచిఉన్న కన్నీరంతా ఒలికిపోయింది.

"సరస్వతి! నా బిడ్డని .... నా రామకృష్ణుని మళ్లీ చూడలేను. అదే .... నాకు అదే .... కష్టంగా ఉంది .... రామూ .... కృష్ణా .... ఎక్కడ ఉన్నావు?" వెక్కివెక్కి ఏడ్చింది.

ఇక నిలవలేకపోయాడు మీనాక్షి భర్త. డాక్టరును తీసుకురావటానికి అక్కణ్ణించి ఆదరాబాదరా తడబడుతూ, పైన కండువా వేసుకు సరిగా ... గడప దాటిపోయాడు. మీనాక్షి కన్నీరు ... పిచ్చిపిచ్చిగా ... ఇది కాదాయన.

